


న్నారు. ఇందుకు హర్యానా బలమైన ఉదాహరణగా నిలుస్తుంది. 2022 సెప్టెంబరులో సెంటర్ ఫర్ మానిట రింగ్ ఎకానమీ నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగం అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా హర్యానా నిలిచింది. ఇక్కడ నిరుద్యోగ రేటు జాతీయ సగటు కంటే నాలుగు రెట్లు అధికంగా 37.3 శాతంగా నమోదైంది. ఇక హర్యానా గ్రామీణ ప్రాంతాల్లో అయితే పరిస్థితి మరింత దయ నీయం. దాంతో గ్రామీణులు ఎంత కఠినమైన పరిస్థితు లను ఎదుర్కోవటానికైనా సిద్ధపడుతున్నారు. హర్యానా లోని జింద్ జిల్లా ధరత్, మోర్ఖీ, కల్వా గ్రామాల ప్రజలు 'డంకీ రూట్'ను ఎంచుకుంటున్నారు. తమకు ఉన్న పొలాన్ని, బంగారాన్ని అమ్మేసి మరీ ఈ దుస్సాహసానికి ఒడిగడుతున్నారు. ఇంకొంత మంది టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళుతున్నారు. ఓ హోటల్లో తాత్కాలికంగా బస చేస్తారు. ఆ తర్వాత సరకుల కంటైనర్ల ద్వారా రహ స్యంగా ఇతర దేశాలకు ప్రయాణం కడుతున్నారని కొన్ని కథనాలు వెలువడ్డాయి.

హర్యానాకే చెందిన నిశ్చయ్ శర్మదీ ఇదే కథ. అతను పెద్దగా చదువుకోలేదు. దాంతో విద్యార్థి, జాబ్ వీసాలతో అమెరికాలో అడుగుపెట్టడానికి అవకాశం లేదు. దాంతో డంకీ ఫ్లైట్ మార్గాన్ని ఆశ్రయించాడు. తను చాలా అదృష్ట వంతుడినని.. ఐదు నెలల్లోనే అనుకున్న గమ్యాన్ని చేరు కోగలిగానని నిశ్చయ్ గర్వంగా చెబుతాడు. తొమ్మిది దేశాల మీదుగా ప్రయాణించి కాలిఫోర్నియాకు చేరుకు న్నాడు మరి!

**అసలు డంకీ అంటే..?**

చట్టపరమైన వీసా లేకుండా ఒక దేశంలోకి అడుగుపె ట్టడం. లేదంటే చట్ట వ్యతిరేకంగా బ్యాక్ డోర్ ఎంట్రీ చేప ట్టాన్ని 'డంకీ' అంటారు. మొదట్లో ఈ పదాన్ని బ్రిటన్‌కు అడ్డదారుల్లో వెళ్లేవారికి మాత్రమే ఉపయోగించేవాళ్లు. ఒకప్పుడు చాలామంది భారతీయులు బ్రిటన్‌లో అడుగు పెట్టడానికి ఈ మార్గాన్ని ఆశ్రయించేవాళ్లు. మొట్టమొదట వాళ్లు యూరప్‌లోని స్వేచ్ఛా సంచార ప్రాంతమైన షెంజెన్ జోన్‌లో అడుగుపెడతారు. అది 27 ఐరోపా ఖండపు దేశాల సమాహారం. దీనికి షెంజెన్ వీసా అవ సరం అవుతుంది. ఈ వీసా ఉంటే ఎవరైనా పక్కదేశా లకు అడుగుపెట్టవచ్చు. షెంజెన్ జోన్‌లో బ్రిటన్ భాగం

## సమస్యలు-సవాళ్లు



**శారీరక సమస్యలు:** ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య అడవులు, కొండలు, గుట్టలు, పర్వతాలు, లోయలు నదుల మీదుగా సాగే ప్రయాణం అనేక శారీరక సమస్యలకు దారితీ స్తుంది.

**ఆరోగ్య సమస్యలు:** ప్రయాణంలో తీవ్రంగా గాయపడటం, ప్రమాదాలకు గురికావటంతో పాటు మలేరియా, డెంగీ, కలరా లాంటి వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం ఉంది.

**మానసిక సమస్యలు:** ఈ ప్రయాణం మాన సికంగా ఎంత భయపెడుతుందంటే చాలామంది ఆందోళన, కుంగుబాటు, పీటీఎస్డీ వంటి మాన సిక వ్యాధుల బారినపడతారు.

**ఆకలి, దాహం:** ఆహారం, నీరు లేకుండా రోజుల తరబడి గడపవలసిన పరిస్థితులు ఎదుర వుతాయి. దాంతో బాధితులు పస్తులు ఉండవ లసి వస్తుంది. డీ హైడ్రేషన్ ముప్పు ఉంటుంది.

**ఆత్మీయులను కోల్పోవడం :** కొన్ని సంద ర్భాల్లో తమ కుటుంబసభ్యులను కోల్పోవటమో, వారి నుంచి తప్పిపోవటమో సంభవిస్తుంది.

**భయం, అనిశ్చితి:** తమకు అంతగా పరి చయం లేని ప్రాంతంలో సంచరించటం, అనేక సవాళ్లు ఎదుర్కోవలసి రావటం తదితర కార ణాల వల్ల చాలామంది భయం, అనిశ్చితిల మధ్య నలిగిపోతారు.

**వన్యప్రాణులతో సమస్యలు:** విషసర్పాలు, సాలీళ్లు, ఇతర విషప్రాణులు, మృగాలతో కూడిన అడవులు కొన్నిసార్లు ప్రాణాంతకంగా పరిణమి స్తాయి.

**మానవ అక్రమ రవాణా:** స్మగ్లర్లు, ఇతర సంఘవిద్రోహ శక్తుల నుంచి ముప్పు పొంచి ఉంటుంది.

**అవినీతి అధికారులు, దోపిడీ:** మార్గమ ధ్యంలో తారసపడే పోలీసులు, మిలిటరీ అధికా రులకు ముడుపులు సమర్పించుకోవలసిన పరిస్థి తులు ఎదురవుతాయి.